08ATP27_08ATP27.qxd 30-09-2024 PM 10:29 Page 1



## శ్రీశైల వేద పాఠశాల నుండి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న పూజారి వినయ్‌కుమార్....



అభ్యాస ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వినయ్‌కుమార్...

**కణేకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

కణేకల్లు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో అర్చకునిగా పనిచేస్తున్న వినయ్‌కుమార్ శ్రీశైలంలోని వేద పాఠశాల గురువులచే అభ్యాసధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అభ్యాస ధ్రువీకరణ పత్రం అందుకున్న అర్చకులు వినయ్‌కుమార్ మాట్లాడుతూ శ్రీశైలం వీరశైవ గురుకులం వేద పాఠశాలలో శ్రీకృష్ణ యజుర్వేదంలో అర్చక ప్రవేశలో వర మరియు ప్రవర కోర్సులు 2014 నుంచి 2020వరకు పూర్తి చేసినట్లు తెలిపారు. వీరశైవ ఆగమం ప్రకారం అభ్యాసన ధ్రువీకరణ పత్రం వేద పాఠశాల గురువు శ్రీ మల్లికార్జున స్వామిచే అభ్యాసన పత్రాన్ని అందుకున్నామని తెలిపారు. అభ్యాస ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న అర్చకులు జంగం వినయ్‌కుమార్‌ను శ్రీ అయ్యప్పస్వామి ఆలయ కమిటి అధ్యక్షులు నాగభూషణం, కర్ణాటక సుబ్రమణ్యం సుధాకర్, ప్రకాష్, గురుస్వాములు తిమ్మప్ప, నాగప్ప, చిక్కన్న తదితరులు అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**అమరాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వున్న శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం, లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో దేవాలయానికి 46,824 రూపాయల ఆదాయం సమకూరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు కెపి బాలాజీ, ఎంకె రాఘవేంద్రగుప్త, వేణు, అమర్, ఫణి, అజయ్, ఎంబి అశోక్‌కుమార్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## 2 నుండి శ్రీమహేశ్వరిదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**అమరాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని మద్దనకుంట గ్రామంలో వెలసిన శ్రీమహేశ్వరిదేవి 15వ వార్షికోత్సవంలో భాగంగా శరన్నవరాత్రి వేడుకలు ఈ నెల 2 నుండి 15వతేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు జెఇ యంజారప్ప తెలిపారు. ప్రతి రోజు అమ్మవారికి విశేషపూజలు నిర్వహించడంతో పాటు హాజరైన భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం, భజన కార్యక్రమాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావునా భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి సిద్ధప్ప, కె.మంజునాథ్, ఈరలింగప్ప, దొడ్డప్ప, వీరకేతరాయ, కర్తి పడప్ప, సవర శివన్న, గొల్ల శ్రీరంగప్ప, ఈరముద్దప్ప, నాగప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5 ఏళ్లలో ఆ 9 సెక్టార్లలో ప్రోగ్రెస్ పెరగాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం సమావేశం మందిరంలో వికసిత్ ఆంధ్ర-2047 కార్యక్రమంపై మండల ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ 2024 నుండి 29వరకు 5 ఏళ్ల కాలంలో ప్రధానమైన వ్యవసాయం, హార్టికల్చర్, సిరికల్చర్, ఐసిడిఎస్‌న విద్యుత్, పరిశ్రమలు విద్యతతో పాటు ప్రజలకు కల్పించాల్సిన మౌళిక సదుపాయాలు వంటి సెక్టార్లకు సంబంధించి అంశాలపై చర్చించారు. ప్రస్తుతం ప్రోగ్రెస్ కంటే ఈ ఐదేళ్ల కాలంలో ఈ ప్రధానమైన సెక్టార్లలో 15 శాతం వృత్తిరేటు పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతిప్రసాద్, అగ్రికల్చర్ ఆఫీసర్ మునికృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు జాన్‌రెడ్డప్ప, గోపాల్, ఎపిఓ వరప్రసాద్, విద్యుత్‌శాఖ ఎఇ బాలకృష్ణ, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## ఆలూడి గ్రామంలో సివిల్ రైట్స్ డే



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ వీరేష్

**అగళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఆలూడి గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. ఎస్సీ కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా రెవెన్యూ అధికారులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బాల్య వివాహాలు, సంఘ విద్రోహ శక్తులు, అసాంఘిక కార్యకలాపాలు, రెండు గ్లాసుల పద్దతి తదితర విషయాలపై ఎస్ఐ వీరేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గుర్రన్న విఆర్ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



పౌర హక్కులు వివరిస్తున్న సిఐ శ్యామ్‌రావు

**తాడిమర్రి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి ఒక్క పౌరుడు పౌర హక్కుల చట్టం గురించి తెలుసుకోవాలని ముదిగుబ్బ సిఐ శ్యామ్‌రావు అన్నారు. సోమవారం రాత్రి ఆత్మకూరు గ్రామంలో జరిగిన పౌర హక్కుల కార్యక్రమంపై ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో పౌరునికి రాజ్యాంగం పలు హక్కులు కల్పించిందని, వాటిని అవసరానికి ఉపయోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో పౌర హక్కు కూడా ఒకటన్నారు. తాడిమర్రి ఎస్ఐ నాగస్వామి మాట్లాడుతూ.. సమస్య ఉన్నప్పుడే పరిష్కారం కూడా చట్టంలో రూపొందించబడి ఉంటుందని, దానికి అనుగుణంగా పౌరులు నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచు వెంకటనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విత్తన పంపిణీని పరిశీలించిన వ్యవసాయ అధికారులు





విత్తన పంపిణీని పరిశీలిస్తున్న అధికారులు

**ధర్మవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ధర్మవరం మండల పరిధిలోని ఏలుకుంట్ల నెలకోట గ్రామ సచివాలయంలో రైతులకు అందించే ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ క ఆర్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, పరిశీలించారు. స్టాక్ వివరాలను పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు సజావుగా విత్తన పంపిణీ జరగాలని, రైతు కేంద్ర రైతు సేవా క ఏంద్రం సిబ్బంది మండల వ్యాసాయ అధికారి ముస్తఫా సూచించడం జరిగింది. ప్రతి ఒక్కరైతు విత్తనాలను కొనుగోలు చేసి ప్రత్యామ్నాయ పంటను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముస్తఫాతోపాటు రైతు కేంద్ర సేవ సిబ్బంది నాగరాజు, గీతాంజలి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టింబక్టు కలెక్టివ్ సంస్థ చే పచ్చి రొట్టి విత్తనాలు పంపిణీ



పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్న టింబక్టివ్ కలెక్టివ్ సంస్థ సిబ్బంది

**రామగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని, గువ్వల గొందిపల్లి గ్రామంలోని రైతులకు, టింబక్టు కలెక్టివ్ సంస్థ సోమవారం పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టింబక్టు కలెక్టివ్ సంస్థ గత 34 సంవత్సరాల నుంచి మహిళలు, రైతులు, వికలాంగులు, పిల్లల, పర్యవరణం, వ్యవసాయ కూలీలు, కళాకారులతో పని చేయడం జరుగుతోంది. పర్యవరణంలో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ చేపడుతున్నదని, అదే విధంగా గ్రామ ఉమ్మడి వనరు అయినటువంటి నీటి పనుల మరమ్మత్తులు అలాగే సేంద్రీయ వ్యవసాయ నిర్వహణ చేస్తున్నది. ఈ కార్యక్రమం రొద్దం, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 12 పంచాయితీలలో 16 గ్రామాల్లో రాయలసీమ వాటర్ ప్రాజెక్టు ద్వారా నిర్వహించడం జరుగుతోందని చెన్నేకొత్తపల్లి మ ండలంలోని గువ్వల గొంది పల్లి, ముష్టికోవెల, సుబ్బరాయుని పల్లి, కనుముక్కల గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలంలోని గువ్వలగొంది పల్లి గ్రామంలోని పచ్చిరొట్టి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో 21 రకాల విత్తనాలను, 35 మంది రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ వాటర్ ప్రాజెక్టు మేనేజర్ పేరూరు శ్రీకాంత్, రాయలసీమ వాటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.రవి, సేంద్రీయ వ్యవసాయ కోఆర్డినేటరు సన్నప్పయ్య, కల్చరల్ కోఆర్డినేటర్ ఉక్కడం రవి, కార్యకర్త ముత్యాలప్ప, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, గ్రామ సంఘ లీడర్లు, సభ్యులు, డైరెక్టర్లు, గ్రామ సర్పంచు రామకృష్ణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చట్టపరిధిలోని సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం -ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి చట్టపరిధిలోని సమస్యలన్నింటని పరిష్కరిస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 57 పిటిషన్లను ఎస్పి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు ఎఎస్పి ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.




ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి వి.రత్న

## ప్రజాసమస్యలను సత్వరం పరిష్కరించండి

**-సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ఎంతో నమ్మకంతో జిల్లాకేంద్రానికి వ్యయ ప్రయాసాలతో వచ్చి ప్రజా సమస్యల పరిష్కారవేదికలో అర్జీలు సమర్పించుకునే ప్రజల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సత్వర పరిష్కారంచూపాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్తకలెక్టర్ అభిషేక్‌కుమార్ సంబంధితఅధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించి ప్రజా



పదవీ విరమణ పొందిన నాగరాజును సత్కరిస్తున్నసంయుక్త కలెక్టర్, ఉద్యోగులు

సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లానలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో వివిధ సమస్యలు 247 అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు వివిధ దినపత్రికలలో వచ్చే కథనాలపై వెంటనే సబంధిత శాఖల అధికారులు తగిన వివరణ,రిజాండర్లను ప్రచురణ నిమిత్తం పంపాలని ఆదేశించారు. ముఖ్యంగాశాఖల వారీగా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలు ఆ స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం ఉదయమే పింఛన్ లబ్ధిదారులకు వారి పింఛన్లను అందించాలని, ప్రత్యకఅధికారులు, డిఆర్‌డిఎ శాఖ అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి లోటు పాట్లు లేకుండా క్షేత్రస్థాయలో లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్‌లు అందించేలాచూడాలని ఆదేశించారు.

**అంకిత భావంతో సేవలు అందించినప్పుడే సమాజంలో గుర్తింపు**

విధి నిర్వహణలో అంకిత భావంతో సేవలందించినప్పుడే సమాజంలోతగిన గుర్తింపు లభిస్తుందని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక భవనంలో కలెక్టరేట్‌లో ఎన్నికల విభాగం సూరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన సాకేనాగరాజును ఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా సంయుక్తకలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగ పవీవిరమణ సర్వసాధారణమని, 44 యేళ్ళ విధి నిర్వహణలో అంకిత భావంతో నాగరాజువిధులు నిర్వహించడం గొప్పవిషయమని కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత ఆయన కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ నాయకులు మైనుద్దీన్, మధునాయక్, సాయిశ్రీకాంత్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు.

## పోషన్ అభియాన్‌ను విస్తృతంగాచేపట్టండి

**-సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్**



ర్యాలీనిప్రారంభిస్తున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:**

పోషన్ అభియాన్ యాక్టివిటీలను సంబంధిత అధికారులు విస్తృతంగా చేపట్టాలనిశ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాకలెక్టరేట్ నుండి గణేష్ సర్కిల్ వరకు పోషకాహార మాసోత్సవాల ముగింపు సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 01వ తేది నుండి 30వ తేది వరకు రాష్ట్రీయపోషన్ మాసోత్సవాలు నిర్వహించడంజరిగిందన్నారు. పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని, ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు ఆకుకూరలతో పాటు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని, పగటి పూట కనీసం 2 గంటలు నిద్రపోవాలని సూచించారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ఏ విధంగా సంరక్షించుకోవాలి? పుట్టిన వెంటనే తల్లిపాల ప్రాముఖ్యత, 6 నెలల పాలు తల్లిపాలు ఇవ్వడంతో పాటు 7వ నెల నుండి ఆహారం అలవాటు చేయడం వంటి విషయాలను క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్‌పిడి, డిఎంహెచ్‌ఓ మంజువాణి, డిసిహెచ్‌ఎస్ తిప్పేంద్రనాయక్, సిడిపిఓ, డిపిసి సుదర్శన్ వర్మ, డిపిఎ అశోక్‌కుమాత్, డిసిపిఓ మహేష్, పిఓ మురళీ, నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డిఓగా మహేష్ బాధ్యతలు

**ధర్మవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న మహేష్

ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధికారిగా మహేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు జల్లా నగరి మండలం 2022 బ్యాచ్ గ్రూప్ వన్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఎంపికైన అనంతరం అనకాపల్లి జిల్లాలో మూడు నెలలుగా డిప్యూటీ కలెక్టర్‌గా విధులు కొనసాగించారు. తర్వాత ఏడు నెలల కాలం విజయవాడ అడిషనల్ కమిషనర్‌గా కొనసాగుతూ.. ప్రభుత్వ ఆదేశాను సారం ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధికారిగా బదిలీపై రావడం జరిగింది. నూతన ఆర్డిఓ మహేష్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని,రెవెన్యూ డివిజన్‌లో ఉండే ప్రతి సమస్యకు అనుకున్న షెడ్యూల్ తేదీలు ప్రకారం పరిష్కారంచూపాలని ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా బాధ్యతయుతంగా ఉద్యోగులు పని చేయాలని తెలిపారు. రెవెన్యూ డివిజన్ ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటూ.. కార్యాలయ సిబ్బంది సహాయ సహకారాలతో రెవెన్యూ విభాగమును అభివృద్ధి బాటలో నడుపుతారని ఆయన తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల తహశీల్దారులు సంబంధత అధికారులు, సిబ్బందితో ఆర్డిఓకి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిడుగుపాటు మృతుల కుటుంబాన్ని ఆదుకుంటాం

**-బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్**



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

**గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం దిగువగంగంపల్లి తాండాకు చెందిన భార్యా భర్తలు దశరథినాయక్, దేవిబాయిలు ఆదివారం పిడుగుపాటుతో మృతి చెందారు. వీరికి చెందిన రెండు ఆవులు కూడా మృతి చెందాయి. వీరి కుమారుడు జగదీష్ నాయక్ గాయపడడం జరిగింది. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ తెలిపారు. సోమవారం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వారి హెల్త్ పరంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వారు ఏ ఆసుపత్రిలో చూపించుకున్నా వారికి హెల్త్ పరంగా కూడా ఆదుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. అనంతరం వారికి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, మేదర శ్రీనివాసులు, పూల గంగాధర్, పూల తుకారం, లక్ష్మీనరసు, శంకర, షబ్బీర్, ముంతాజ్, లక్ష్మీదేవి, రామాంజమ్మ, వెంకటాచలం, గుంటిపల్లి చంద్ర, వానవోలు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జరుట్ల రామలింగేశ్వరస్వామిను దర్శించుకున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



జరుట్ల రామలింగేశ్వరస్వామి సన్నిధిలో ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తదితరులు

వజ్రకరూరు మండలంలోని జరుట్ల రాంపురం గ్రామంలో వెలసిన జరుట్ల రామలింగేశ్వరస్వామిను సోమవారం ఉదయం ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రధానాలయంలో ఆయన స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, దుర్గాదేవికు కుంకుమార్చన చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం యువనాయకుడు ప్రదీప్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ తిరుపాల్ యాదవ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ రమణయాదవ్, నాయకులు తిప్పారెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## వరద బాధితులకు జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విరాళం

**- తహశీల్దార్‌కు డిమాండ్ డ్రాఫ్టు అందించిన హెచ్‌ఎం, విద్యార్థులు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు విరాళం డీడీను అందజేస్తున్న హెచ్‌ఎం, విద్యార్థులు

వరద బాధితులకు పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2,388 రూపాయలు విరాళం అందించారు. సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషాకు పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం మహమ్మద్ హనీఫ్, ఉపాధ్యాయులు వెంకట్, విద్యార్థులు డిమాండ్ డ్రాఫ్టును అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులంతా ఎంతో పెద్దమనసుతో ఉడతా భక్తిగా విరాళాలు పోగు చేసుకోవడం జరిగిందన్నారు. చిన్నతనం నుండే ఆదపలో ఉన్నవారికి సాయపడాలన్న భావన విద్యార్థుల్లో కలగడం అభినందించదగ్గ విషయమని తహశీల్దార్ అన్నారు.

## పీఏబీఆర్ నీటి సరఫరా కార్మికుల మెరుపు సమ్మె..!

**- తెల్లవారుజామున పంపులు ఆఫ్‌చేసి సమ్మెకు దిగిన కార్మికులు**

**- బకాయిపడ్డ జీతాలు, పీఎఫ్ వెంటనే చెల్లించాలని డిమాండ్**

**ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

పీఏబీఆర్ నీటి సరఫరా కార్మికులు మెరుపు సమ్మె చేపట్టారు. తమకు రావాల్సిన బకాయి పడ్డ జీతాలు, పీఎఫ్ వెంటనే చెల్లించి ఇతరత్రా సమస్యలను పరిష్క రించాలని కోరుతూ ఏపీ ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో తెల్లవారుజామున పంపులన్నీ నిలిపివేసి సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ పీఏబీఆర్ కార్మికుల 6 నెలల బకాయిలు, 20 నెలల పీఎఫ్, కళ్యాణదుర్గం, రాయదుర్గం, బెలుగుప్ప కార్మికుల 7 నెలల బకాయిలు, 20 నెలల పీఎఫ్, హిందూపురం ప్రాంత కార్మికుల 6 నెలల వేతనాలు, 30 నెలల పీఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. క్యాసీ, క్యాప ప్రతిపాదనలు రద్దు చేయాలని, ప్రజలకు ఉచితంగా తాగునీటిని అందించాలని మీటర్లు బిగించరాదని, గత ప్రభుత్వంలో రాజకీయ కక్షతో కళ్యాణదుర్గం డివిజన్‌లో 21 మంది కార్మికులకు జీతాలు ఇవ్వలేదని వారికి ఇస్తూ కాంట్రాక్టర్ శివశంకర్‌రెడ్డిను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. హామీ ఇచ్చి 12 రోజులు అయినప్పటికీ శ్రీరామిరెడ్డి కార్మికులు, పీఏబీఆర్ కళ్యాణదుర్గం, రాయదుర్గం, బెలుగుప్ప, హిందూపురం కార్మికుల బకాయి వేతనాలు ఇప్పటివరకు వేయలేదని వాపోయారు. సెప్టెంబర్ 17న వాయిదా వేసుకున్నటువంటి సమ్మెను ఈరోజు నుండి తప్పనిసరి పరిస్థితుల్లో చేపట్టాల్సి వచ్చిందన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు అపురూప కానుకను అందించిన దుర్గం విద్యార్థి నవ్యశ్రీ

**రాయదుర్గం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న బాలిక నవ్యశ్రీ

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని పి.నవ్యశ్రీ జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు కలెక్టర్ చిత్రపటాన్ని పెన్సిల్‌లో గీసి అనంతపురంలోని ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్‌లో ఉన్న డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో పిడి ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌కు సోమవారం అందజేసింది. తన చిత్రపటాన్ని చూసి పెన్సిల్‌తో చాలా బాగా గీయడం జరిగిందని బాలికను జిల్లా కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో ఉన్నతంగా చదువుకోవాలని కలెక్టర్ బాలికలకు సూచించారు. ఈ సందర్భంగా బాలిక నవ్యశ్రీ మాట్లాడుతూ పెన్సిల్‌తో బొమ్మలు గీయడం నేర్చుకుంటున్నానని, జిల్లా కలెక్టర్ చిత్రపటాన్ని గీయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వరలక్ష్మి, రాయదుర్గం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జయప్రద, టీచర్ బాగ్యలక్ష్మి, బాలిక తండ్రి నరసింహులు, తల్లి వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎంఎల్‌సి ను మర్యాద పూర్వకంగా కలిసిన పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వర్లు




ఎమ్మెల్యే రాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఎస్పీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిను మర్యాద పూర్వకంగా కలిసిన డిఎస్పీ వెంకటేశ్వర్లు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో సోమవారం ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలను మర్యాద పూర్వకంగా పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వర్లు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో తీసుకోవాల్సిన చర్యలను ముఖ్యంగా గంజాయి, స్నేక్ డ్రైవింగ్ వంటివి ప్రనజలను ఇబ్బందులకు గురి చేసే సంఘ విగ్రోహా శక్తుల మీద ఉక్కుపాదం మోపాలని డిఎస్పీ వెంకటేశ్వర్లకు ఎమ్మెల్యే రాజు సూచించారు.

## పౌర హక్కులకు భంగం కలిగించ వద్దు.. సిఐ

మడకశిర టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త




మెళవాయి గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న సిఐ రామారావు

నవాజంలో ఎవరి హక్కులకూ భంగం కలిగించొద్దని సిఐ రామారావు అన్నారు. మడకశిర మండల పరిధిలోని మెళవాయి గ్రామం లో దళిత వాడలో సోమవారం పౌర హక్కుల దినోత్స వాన్ని నిర్వహించారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. భాల్య వివాహాలను అరికట్టాలన్నారు. మండలంలో మట్కా, పేకాట ఆడితే ఎంతటి వారినైనా సరే ఉ పేక్షించబోమని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రంగనాథ్, సీనియర్ అసిస్టెంట్ రామాంజినేయులు, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టింబక్టు కలెక్టివ్ సంస్థచే పచ్చిరొట్టి విత్తనాలు పంపిణీ

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని, గువ్వల గొందిపల్లి గ్రామం లోని రైతులకు, టింబక్టు కలెక్టివ్ సంస్థ సోమవారం పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టింబక్టు కలెక్టివ్ సంస్థ గత 34 సంవత్సరాల నుంచి మహిళలు, రైతులు, వికలాంగులు, పిల్లల, పర్యవరణం, వ్యవసాయ కూలీలు, కళాకారులతో పని చేయడం జరుగుతోంది. పర్యవరణంలో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ చేపడుతన్నదని, అదే విధంగా గ్రామ ఉమ్మడి వనరు అయినటువంటి నీటి పనుల మరమ్మత్తులు అలాగే సేంద్రీయ వ్యవసాయ నిర్వహణ చేస్తున్నది. ఈకార్యక్రమం రొద్దం, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 12 పంచాయి తీలలో 16 గ్రామాల్లో రాయలసీమ వాటర్ ప్రాజెక్టు ద్వారా నిర్వహించడం జరుగుతోందని చెన్నేకొత్తపల్లి మండలంలోని గువ్వలగొందిపల్లి, ముష్టికోవెల, సుబ్బరాయుని పల్లి, కనుముక్కల గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలంలోని గువ్వలగొంది పల్లి గ్రామంలోని పచ్చిరొట్టి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో 21 రకాల విత్తనాలను, 35మంది రైతులకు అందించారు. ఈకార్యక్రమంలో రాయల సీమ వాటర్ ప్రాజెక్టు మేనేజర్ పేరూరు శ్రీకాంత్, రాయలసీమ వాటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.రవి,సేంద్రీయ వ్యవసాయకోఆర్డినేటరు సన్నప్పయ్య, కల్చరల్ కోఆర్డినేటర్ ఉక్కడం రవి, కార్యకర్తలు నారాయణస్వామి, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, గ్రామ సంఘ లీడర్లు, సభ్యులు, డైరెక్టర్లు, గ్రామ సర్పంచు రామకృష్ణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మానం

అగళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళికి చెందిన సెరికల్చర్ ఏడి గోవిందప్ప పదవీ విరమణ సన్మానం సోమవారం ఘనంగా జరిగింది. మడకశిర ఏడి కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెరికల్చర్‌లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ సెరికల్చర్ రైతుగా ఇటీవలే కేంద్ర మంత్రులచే సన్మానం, ప్రశంసా పత్రం పొందిన అగళికి చెందిన చిదానంద మడకశిరకు వెళ్లి పదవీ విరమణ చెందిన సెరికల్చర్ ఏడి గోవిందప్పను శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సెరికల్చర్ శాఖలో మంచి సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు.

## పురుగు మందు సేవించి యువకుడి ఆత్మహత్య..

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని మేడాపురం గ్రామంలో సోమవారం బోయ నాగేంద్ర(45) యువకుడు పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బోయ సంజన్న కుమారుడు నాగేంద్ర కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు ఆదివారం రాత్రి భార్య భర్తలు ఇద్దరూ, భర్త మద్యం సేవిస్తాడని గొడవపడ్డారు. దీంతో తీవ్ర మనస్థాపన చెందిన నాగేంద్ర పురుగుల మందు సేవించి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా కుటుంబ సభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు చికిత్స పొందుతూ నాగేంద్ర మృతిచెందాడు. మృతుడికి భార్య మౌనిక పిల్లలు కలరు. చెన్నేకొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధ్యతలు చేపట్టిన మండల ఇంజనీర్ బి.రవీంద్ర

-ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని వెల్లడి

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మండల ఇంజనీర్ బి.రవీంద్ర

మండల ఇంజనీర్‌గా (పంచాయతీరాజ్) బి.రవీంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మండల ఇంజనీర్‌గా పనిచేసిన వై.మధుసూదన్‌రావు ఇటీవలే పదవీ విరమణ పొందగా సాధారణ బదిలీల్లో భాగంగా ముదిగుబ్బలో పనిచేస్తున్న బి.రవీంద్రను ఉరవకొండ మండలానికి బదిలీ చేశారు. ఉదయం మండల పరిషత్ కార్యాలయం చేరుకున్న ఆయన ఎంపీడీఓ జి.ఎస్.రామచంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బి.రవీంద్ర మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని వెల్లడించారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

-నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



ధర్నా అనంతరం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఎం నాయకులు

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. ప్రధాన ద్వారంవద్ద బైటాయించిన ఆ పార్టీ శ్రేణులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రంగారెడ్డి, బి.జ్ఞానమూర్తి తదితరులు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరిగిపోయి చుక్కలనంటుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే నిత్యవసరాల ధరలు తగ్గిస్తామని వాగ్దానాలు చేసి నేడు అధికారంలోకి వచ్చాక తగ్గించడం అటుంచితే మరింత పెంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల చేతికి ఒక్క రూపాయి ఇచ్చి ప్రజల నుండి నిర్బంధంగా 100 రూపాయలు లాగుతున్నాయని వాపోయారు. నిత్యవసర సరుకుల్లో ఇటీవల వంటనూనె ధరలు అమాంతం పెరిగి లీటరు వంటనూనె 100 రూపాయల నుండి 150 రూపాయలకు చేరిందన్నారు. ధరలు తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.మురళి, బి.రవికుమార్, ఎం.హనుమంత రాయుడు, యు.వీరాంజినేయులు, వెంకటేశులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితేగాని స్పందించరా..?!

- తహశీల్దార్‌కు విన్నవించిన 19వ వార్డు ప్రజలు

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

విద్యుత్ ఇనుప స్తంభం తుప్పుపట్టి కూలడానికి సిద్ధంగా ఉందని స్తంభాన్ని మార్చాలని పదే పదే విన్నవిన్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని బహుషా ప్రమాదం జరిగి ఆస్తి, ప్రాణ నష్టం జరిగితేగాని పట్టించుకోరేమోనని పట్టణంలోని 19వ వార్డు ప్రజలు వాపోయారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వారు తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు స్తంభాన్ని మార్చాలని కోరుతూ వినతిపత్రం అందించిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఇనుప స్తంభం (నంబర్:35/ఎ 24) అడుగుభాగంలో తప్పుపట్టి స్తంభం కూలిపోవడానికి సిద్ధంగా ఉందని మర్చాలని పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి విసిగిపోయి చివరికి గత వారంలో కూడా తహశీల్దార్‌కు వినతిపత్రం అందించామన్నారు. అయితే అధికారుల్లో మాత్రం చలనం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో కాలనీకు చెందిన యం.రఫీక్, విజయలక్ష్మి, సుకన్య, శోభ, లక్ష్మి, అన్నపూర్ణ, వైష్ణవి, కృష్ణ, వెంకటేశులు, లీలావతి, శ్యామల, రమాదేవి, కవితమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- టీడీపీ సభ్యత్వ నమోదు శిక్షణా కార్యక్రమంలో శిక్షకుడు, ముఖ్య నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టీడీపీ మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శిక్షకుడు ప్రశాంత్, పార్టీ ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల కన్వీనర్లు విజయ భాస్కర్, మారయ్య, వెంకటేష్, ప్రసాద్, మురళి, ఉరవకొండ పట్టణ అధ్యక్షులు రావమాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు పిలుపునిచ్చారు.



శిక్షణ కార్యక్రమానికి హాజరైన క్లస్టర్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు

పట్టణంలోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో సోమవారం ఉరవకొండ నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదుపై క్లస్టర్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తొలుత దివంగత మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన శిక్షణా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పార్టీ రెండేళ్లకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. అక్టోబర్ 1 నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాతవారు తమ సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసుకోవాలని, కొత్తవారు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, పి.రాజేష్, ప్యారం కేశవానంద, యేళ్ళ తిమ్మప్ప, నెట్టం రాంబాబు, యర్రగుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, సి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సాయినాథ్‌గౌడ్ వర్ధంతి వేడుకలు

గుంతకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

గుత్తి మాజీశాసనసభ్యులు ఆర్.సాయినాథ్‌గౌడ్ 11వ వర్ధంతి వేడుకలను స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్, టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్, యువనాయకులు అనిల్‌గౌడ్, తదితర కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశప్ప, నాగరాజు, మహమ్మద్‌షరీఫ్, రాఘవేంద్ర, కురుబ శివన్న, కురుబ చంద్రశేఖర్, రంజాన్, తదితరులు పాల్గొన్నారు.



సాయినాథ్‌గౌడ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## స్కూళ్ల ఆయాల జీతాలు చెల్లించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో వినూత్న నిరసన

ధర్మవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త




నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నేతలు, స్వచ్ఛభారత్ కార్మికులు

సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆఫీస్ నుంచిర్యాలీగా కాలేజీ సర్కిల్ మీదుగా వచ్చి కళాజ్యోతి సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై నిలుచుని పచ్చిగడ్డి తింటూ వినూత్న నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జెవి రమణ సిఐటియు మండల కన్వీనర్, టి.అయుబ్‌ఖాన్, ఎల్ ఆదినారాయణ కో కన్వీనర్స్ మాట్లాడుతూ.. 2019 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కోసం స్వచ్ఛ భారత్ అనేమ ఉద్దు పేరుతో అనేక మంది మహిళలను పారిశుద్ధ్య పనుల కోసం నియమించడం జరిగింది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా కార్మికులకు మాత్రం స్వచ్ఛభారత్ అనేపేరు తప్ప వారి జీవితాలు ఎటువంటిఎ దుగుదల లేకుండా ఉంది. వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారికి కేవలం నెలకు 6వేలు మాత్రం ఇస్తూ వారి కుటుంబాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవోలు ఉన్నాయని, ముఖ్యంగా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా ప్రతి కార్మికురాలికి కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారు అనారోగ్యపాలు క ఆకుండా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగమణి, కార్యదర్శి ఐ.లక్ష్మిదేవి, అధ్యక్షురాలు సి.లక్ష్మి, కోశాధికారి కమిటీ సభ్యులు వరలక్ష్మి, అంజమ్మ, వెంకటలక్ష్మి, పరియాణ తదితరులు పాల్గొన్నారు.

## జూడో పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అక్షయ

- నగదు పురస్కారాలు అందజేసిన టిడిపి నాయకులు సంధా రాఘవ

ధర్మవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



విద్యార్థులను అభినందిస్తున్న టిడిపి నాయకులు సందారాఘవ

ఇటీవల ఎస్.యు వర్ స్కూల్ గేమ్స్ లో స్టేట్ లెవెల్ గోల్డ్‌మెడల్ సాధించిన అక్షయ అనే విద్యార్థిని స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతూ మైనస్ 23 కేజీల విభాగంజూడో పోటీలలో పాల్గొని ప్రతిభను కనపరిచింది. అదే విధంగా నాలుగవ ఇండియా ఉమెన్స్ నేషనల్ వీఎన్‌కె ఇండోర్ స్టేడియం కేరళలో మైనస్ 28 కెజిల విభాగంలో సిల్వర్ మెడల్ గవ్వల యువ సంధ్య సాధించడం గర్వకారణం అని తెలిపారు. ఈ అమ్మాయి స్టేట్ లెవెల్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల టిడిపి నాయకులు సంధ రాఘవ, ఆ బాలికకు నగదు పురస్కారంతోపాటు, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంధ రవి, మాంగళ్య సిల్క్స్ అధినేత జింకా పురుషోత్తం, ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్, చిన్నారి తల్లిదండ్రులు, జూడో ఎన్ఎస్ కోచ్ బాషా పాల్గొన్నారు.

## పెనుకొండ ఎస్సైగా వెంకటేశ్వర్లు ఎక్సైజ్ సీఐగా సృజన బాబులు

పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు



ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న సృజనబాబు

పెనుకొండ పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు ఆదే విధంగా పెనుకొండ సర్కిల్ ఎక్సైజ్ సీఐగా సృజన బాబులు సోమవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. వారి కార్యాలయాలలో వారు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారి సిబ్బంది వారికి పుష్పుగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 6 మంది విద్యార్థులు ఎంపిక

గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్ర స్థాయిలో జరిగే స్కూల్ గేమ్స్ పోటీలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. నెట్‌బాల్, పెన్సింగ్, తదితర పోటీలకు గాను అండర్-17 విభాగంలో స్వాతి, సింధూ, అభివర్షిత, కళ్యాణి, భానుప్రియ, ఆశాబీ ఎంపికయ్యారు. వాటిని పాఠశాలలో సోమవారం హెచ్ఎం ఉషారాణి, ఉపాధ్యాయులు సరోజ, శకుంతల, శ్యామల, తదితరులు అభినందించారు.

## గుత్తిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సాయినాథ్‌గౌడ్ వర్ధంతి వేడుకలు

గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



రోగులకు పండ్లు అందచేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే సాయినాథ్‌గౌడ్ 11వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిసిల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరభద్రయ్య, రవిశంకర్‌గౌడ్, భాస్కర్‌స్వామి, ఆర్‌బి పురుషోత్తం, శ్రీనివాసయాదవ్, సురేష్‌గౌడ్, నెట్టికంటయ్య, మల్లికార్జున, రామకృష్ణ, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పౌష్టికాహారమాసోత్సవాలు

గుంతకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

గత నెల 1 నుండి ప్రారంభమైన పౌష్టికాహారమాసోత్సవాలు సోమవారంతో ముగిశాయి. మండలంలోని 56 అంగన్‌వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి తెలిపారు. ముగింపు కార్యక్రమం కసాపురం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించి బాలింతలు, గర్భవతులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

## కాటం చెరువుకు హంద్రీనీవా జలాలు అందించండి

- తహశీల్దారుకు బాలేపాళ్యం గ్రామస్తుల వినతి

కనగానపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న బాలేపాళ్యం గ్రామస్తులు

మండల కేంద్రంలో సోమవారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు రమాదేవికి కాటం చెరువుకు నీరు అందించాలని బాలేపాళ్యం రైతులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాలే పాళ్యం రైతులు మాట్లాడుతూ.. హంద్రీనీవా పెద్దల కాలవ నుంచి కాటం చెరువుకు నీరు వచ్చేదని గత ఆరు నెలల క్రితం కాటం చెరువులోకి నీరు వెళ్లకుండా కాలువను కొందరు పూడ్చి వేశారని వెంటనే కాల్వను తవ్వించాలని ఈ చెరువులో నీరు ఉంటే వందలాది మంది రైతుల భూముల్లో నీళ్ల రీచార్జ్ అవుతాయని తద్వారా మంచి పంటలు పండించుకుంటారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పూజారి వరదామరెడ్డి, రాము, రామాంజినేయులు, రైతుల పాల్గొన్నారు.

## రెగ్యులర్ ట్రాన్స్‌కో ఏఈను నియమించండి

- కలెక్టర్‌కు రైతు సంఘం నాయకులు బెల్లం మహాదేవ్ వినతి

కనగానపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి బెల్లం మహాదేవ

పుట్టపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా కలెక్టర్‌కు ట్రాన్స్‌కో ఏఈను నియమించాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లం మహాదేవ్ వినతిపత్రం అందజేశ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 33 గ్రామాలు 18 పంచాయితీలు ఉన్నాయని ఒక సంవత్సరం మంచి ట్రాన్స్‌కో ఏఈ లేకపోవడంతో ఇన్‌చార్జ్ ఏఈగా జువైద్‌ను నియమించారని ఆయన డ్యూటీకి ఎప్పుడొస్తారో తెలియని పరిస్థితి ఉందని రైతులు సర్వీసులు కట్టి రెండు, మూడు సంవత్సరాలు అయినా సర్వీసులు ఎప్పుడొస్తాయో తెలయని అయోమయంలో రైతులు ఉన్నారని, వెంటనే మండల ట్రాన్స్‌కో ఏఈని తక్షణమే నియమించాలని సిపిఐ రైతు సంఘం డిమాండ్ చేయడం జరిగిందని వెంటనే క లెక్టర్ స్పందించి అక్కడ ఉన్నటువంటి ఏడిను వెంటనే కనగానపల్లి మండలానికి ట్రాన్స్‌కో ఏఈను నియమించాలని ఆదేశించారని రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శిబెల్లం మహాదేవ్ తెలిపారు.

## పెనుకొండ ఆర్డీఓగా ఆనంద్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



నూతనంగా పదవి బాధ్యతలు చేపడుతున్న ఆర్డీఓ టి.ఆనంద్‌కుమార్

పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారిగా టి.ఆనందకుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టడంతో రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## మృతి చెందిన కౌలు రైతును ప్రభుత్వమే ఆదుకోవాలి..

మండల కార్యదర్శి కోరి నాగరాజు

కణేకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



మాట్లాడుతున్నసిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు

మండల పరిధిలోని మాల్యాం గ్రామంలో మృతి చెందిన కౌలు రైతు విజయ్ కుమార్‌ను ప్రభుత్వమే తక్షణమే ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోరి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాల రంగయ్య, రంగారెడ్డి, కణేకల్లు మండల కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ ఆదివారం మాల్యాం గ్రామంలో కౌలు రైతు విజయకుమార్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుడు విజయ్‌కుమార్ భూమిని కౌలుకు తీసుకున్న పొలంలో మందు పిచికారి చేస్తూ రైతు విజయ్ కుమార్ చనిపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ కుటుంబానికి సొంత భూమి లేక కౌలు భూమి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న టువంటి మృతుడు విజయ్‌కుమార్‌కు నలుగురు ఆడపిల్లలు ఉన్నారని, పిల్లల పోషణ తల్లికి భారం అవుతుందని, కాబట్టి ప్రభఉత్వం ఆకుటుంబానికి రూ.10లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వమే ఆడపిల్లల చదువును చదివించాలని, వీరికి సిసిఆర్సి కార్డు లేనందున ప్రభుత్వం చెప్పిన విధంగా వాస్తవ పంట సాగుదారుగా గుర్తించి ఈక్రాప్‌లో నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వక్క మార్కెట్ స్థల పరిశీలన చేసిన మార్కెటింగ్ ఆర్‌జెడి

అమరాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

మండలంలోని ఉదుగూరు, కాచికుంట గ్రామాల మధ్య వున్న దాదాపు పది ఎకరాల ప్రభుత్వం స్థలంలో వక్క మార్కెట్ ఏర్పాటు చేయడానికి మార్కెటింగ్ ఆర్‌జెడి రావమాంజినేయులు సోమవారం స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట జిల్లా అగ్రి ట్రేడింగ్ మార్కెటింగ్ అధికారి నరసింహమూర్తి వున్నారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయానికి ఈ ప్రాంతంలోని రైతులు తమలపాకు గిట్టుబాటు ధర లేదని ఫిర్యాదు చేయడంతో పరిశీలన నిమిత్తం విచ్చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తమ్మడేపల్లి తదితర ప్రాంతాల్లో తమలపాకు రైతులతో మాట్లాడి వారి పరిస్థితులను అధ్యయం చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం మార్కెట్‌యార్డు స్థల పరిశీలన చేసి ఏర్పాటు చేయడానికి అనువుగా వుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి నివేదిక అందచేసి త్వరలో వక్క మార్కెట్ ఏర్పాటు చేయడానికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉదుగూరు ప్రకాష్ ఇంటి ఆవరణలో వక్క ప్రాసెసింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ సెక్రటరీ నాగేంద్రకుమార్, జిల్లా టిడిపి తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ, సభ్యులు నాగరాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

